క్లుప్తంగా

శ్రీశైలం తరహాలో మల్లయ్యకొండ అభివృద్ధి

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



అగ్ని హోమం కార్యక్రమంలో ఎమ్మెల్యే

తంబళ్లపల్లె : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లయ్యకొండ ఆలయాన్ని శ్రీశైలం తరహాలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి తెలిపారు. బుధవారం ఆంజనేయస్వామి, వినాయక గుడి, వెలుగు మల్లమ్మ ఆలయం, గౌరీదేవి వేదపండితులు లక్ష్మన్న, అమరా, బాలాజీ, గోవర్ధన్, మురళి, రాజేష్‌లు సంప్రదాయబద్ధంగా అగ్నిహోమాలు నిర్వహించి బాలాలయం కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరీదేవి ఆలయం వద్ద హోమం కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారనాథరెడ్డి, పూజారి శేఖర్, విజయనిర్మల దంపతులు హోమాన్ని నిర్వహించారు.

వైభవంగా పుష్పయాగం

వాల్మీకిపురం : దేవీనవరాత్రులను పురస్కరించుకొని బుధవారం రాత్రి శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పుష్పయాగం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు, అర్చన, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అమ్మవారికి పుష్పయాగం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సతీష్, పూజార్లు శివా స్వామి, రమేష్ స్వామి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వినికిడి యంత్రాలు పంపిణీ

పీలేరు రూరల్ : వినికిడి లోపం ఉన్న ముగ్గురికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. బుధవారం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన శ్యామలమ్మ, గుల్జార్‌బీ, అమ్మాజీలకు రూ. 45 వేలు విలువగల వినికిడి యంత్రాలు అందజేసినట్లు చేసినట్లు ఏఎంసీ డైరెక్టర్ కాలనీ చిన్న, మాజీ ఎంపీటీసీ నాగరాజనాయక్, వార్డుమెంబరు కళావతి తెలిపారు. వినికిడి యంత్రాలు తీసుకున్నవారు ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డెమ్మకొండ ఆలయ నిర్మాణానికి రాయచోటికి చెందిన జింకా రెడ్డిశేఖర్, విజయలక్ష్మీ దంపతులు రూ. 25,116 విరాళంగా అందజేశారు. బుధవారం ఆలయానికి విచ్చేసిన దాతలకు ఆలయ ఈవో మంజుల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. దాతలు ఇచ్చిన డబ్బును వాల్మీకిపురం సప్తగిరిగ్రామీణ బ్యాంకులో జమ చేయనున్నట్లు ఈఓ పేర్కొన్నారు.

కార్గో ఆదాయం పెంచాలి

మదనపల్లె సిటీ : ఆర్టీసీ కార్గో ఆదాయం పెంచాలని ఆర్టీసీ వన్ డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం డిపో కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి కార్గో మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఉద్యోగి నాలుగు డోర్ డెలివరీలు బుక్ చేయాలన్నారు. సిబ్బంది అంకితభావంతో పని చేయాలని సూచించారు.

విద్యార్థుల ఉన్నత చదువుకు ప్రోత్సాహిస్తాం

మదనపల్లె సిటీ : తొగటవీరక్షత్రియ సంఘ విద్యార్థులు ఉన్నత స్థాయి చదువులు చదివితే మరింత ప్రోత్సహిస్తామని ఆ సంఘ అధ్యక్షులు ఉప్పు రామచంద్ర అన్నారు. బుధవారం స్థానిక నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరి ఆలయంలో పది, ఇంటర్మీడియట్‌లలో ప్రతిభ కనబరిచిన 29 మందికి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3 వేలు ప్రోత్సాహక నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు మోడం సిద్దప్ప, నీలకంఠ, పురం రమణ, క్రిష్ణ, చిన్నరెడ్డయ్య పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాను విజయవంతం చేయండి

వాల్మీకిపురం: ఈ నెల 31న స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

పాఠశాల స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

వాల్మీకిపురం : పట్టణంలోని కొత్తపేటవీధిలో విలువైన మూడున్నర సెంట్ల ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ ప్రాథమిక స్పెషల్ పాఠశాల భవనాలతో పాటు మరుగుదొడ్లు నిర్మించారు. గత కొంత కాలంగా ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వం నిర్మించిన మరుగు దొడ్ల స్థలం తమదే నంటూ కోర్టును ఆశ్రయించారు. ఇది ఇలా ఉండగా, దసరా సెలవుల నిమిత్తం పది రోజుల పాటు పాఠశాల మూతపడింది. బుధవారం పాఠశాల పునఃప్రారంభమైంది. హెచ్‌ఎం పద్మావతి పాఠశాల ఆవరణంలోని ప్రభుత్వం నిర్మించిన మరుగుదొడ్లను కూల్చి వేసిన విషయాన్ని గమనించింది.విషయాన్ని హెచ్‌ఎం మండల విద్యాధికారి వెంకటరత్నం దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే నవాజ్‌బాషా



24వ వార్డు జగనన్న ఆరోగ్యసురక్షలో వైద్యసేవలపై డాక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె/నిమ్మనపల్లె : ప్రజారోగ్యమే ప్రభుత్వధ్యేయంగా వైఎస్సార్ సీపీ పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని నిమ్మనపల్లె మండలం కొండయ్యగారిపల్లె, మదనపల్లె మండలం కోటవారిపల్లె పంచాయతీలు, మున్సిపాలిటీలోని 24వవార్డు గాంధీపురం సచివాలయ పరిధిలో నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ఎమ్మెల్యే నవాజ్‌బాషా పరిశీలించారు. వైద్యశిబిరంలో రోగులకు అందుతున్న వైద్యసేవలు, ఇస్తున్న ఉచిత మందులు, చేస్తున్న పరీక్షలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌లు, వైఎస్సార్ కంటివెలుగు కింద కంటిఅద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యంకు పెద్దపీట వేస్తూ నాడు–నేడు పథకంలో భాగంగా మౌలికవసతుల కల్పన, అధునాతన వసతులు, పూర్తిస్థాయి వైద్యుల నియామకం జరిగిందన్నారు. మహానేత వైఎస్సార్ పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ దేశంలోనే మొదటిసారిగా ఆరోగ్యశ్రీ, 108, 104 వాహనాలను ప్రవేశపెట్టారన్నారు. ఆయన వారసుడిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యాన్ని ప్రజల ఇంటివద్దకు చేర్చేందుకు జగనన్న ఆరోగ్య సురక్షను తీసుకువచ్చారన్నారు. ఫ్యామిలీడాక్టర్ విధానంతో మెరుగైన వైద్యచికిత్సలు గ్రామస్థాయికి తెచ్చారన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందేలా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో చైర్మన్ రెడ్డిశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సదాశివరెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, నాయకులు శశిధరరెడ్డి, యుగంధరరెడ్డి, ఎంపీడీఓ శేషగిరిరావు, తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, కౌన్సిలర్‌లు రేణుక, ఎస్వీ.రమణ, మేస్త్రీశ్రీనివాసులు, ఆర్.వి.శివారెడ్డి, పాల్‌చంద్రశేఖర్, నాయకులు గుండ్లూరురఫీ, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, రాయల్‌రవీంద్ర, జేసీఎస్ మునిశేఖర్, పోతబోలునాగరాజ, బావాజీ, కోటవారిపల్లె సర్పంచ్ రాజేశ్వరి, ఎంపీటీసీ విజయలక్ష్మి, నారాయణస్వామి, దండుకరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్య సేవలు

పెద్దతిప్పసముద్రం : జగనన్న పాలనలో ప్రజల వద్దకే వైద్య సేవలు అందుతున్నాయి. విద్య, వైద్య రంగలను బలోపేతం చేసి మొత్తం ఏపీ వైపు చూసేలా అగ్ర స్థానంలో నిలిపారని నాయకులు మహమూద్, శివన్న, డ్రిప్ రమణ, గణపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మరకుంట సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సర్పంచ్, నాయకులు శివాల లోకేష్, గిరీస్వామి, మునిరెడ్డి, ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి పర్యవేక్షించారు. డాక్టర్లు యస్దానీ, శంకర్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

కలికిరి : పేద ప్రజల ముంగిటకు ఆరోగ్య సేవలే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ అన్నారు. మండలంలోని మునెళ్ళపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు రకాల విలువైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సదుపాయం కల్పించడం జరుగుతుందని వివరించారు. క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది ప్రాథమికంగా పరీక్షలు నిర్వహించిన అనంతరం క్యాంపులో వైద్యులు పరీక్షించి నిర్ధారిస్తారన్నారు. మొత్తం 323 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగయ్య, మండల ఆర్బీకే చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు షాహీనా, వైద్యాధికారులు చిన్నరెడ్డెప్ప, కావ్యగంధ, హిమబిందు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం

గుర్రంకొండ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక ఆహ్వానితులు చంద్రశేఖర్, వైద్యాధికారి సులోచన అన్నారు. బుధవారం మండలంలోని శెట్టివారిపల్లె గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ పరిధిలోని 270 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సరస్వతీ, మాజీ సర్పంచ్‌లు సూరి,ఎస్వీరమణ, పంచాయతీ కార్యదర్శి కల్యాణీ, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

కురబలకోట : రాష్ట్రంలో వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. జగన్‌ను మరో సారి సీఎం చేయడానికి కేడర్, కార్యకర్తలు నడుంబిగించాలని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ బిజినేముల దస్తగిరి కోరారు. సామాజిక సాధికారిత బస్సు యాత్ర, ఆంధ్రాకు జగనే ఎందుకు సీఎం కావాలిపై మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో బుధవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఊరికి రోడ్డు, అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు, నాడు–నేడు బడులు, ప్రభుత్వ ఆసుపత్రుల పటిష్టం, సచివాలయ పాలన, పక్కా ఇండ్లు, జగనన్న సురక్ష, ఇంటింటికి వెళ్లి సమస్యలు పరిష్కరించడం, అర్హత ఉన్న వారికి ఫించన్లు, తాగు, సాగునీటి సమస్య లేకపోవడం లాంటి విషయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కృష్ణారెడ్డి, డీఆర్. ఉమాపతిరెడ్డి, మండల కన్వీనర్ కోళ్ల వాసుదేవ రెడ్డి, ఎన్వీఆర్, ఆర్కే కృష్ణారెడ్డి, శివశంకర్ రెడ్డి, భూదేవి, ఫజరుల్లా, ముద్ర దామోదర్ రెడ్డి, గంట్ల సురేంద్ర, యాసాన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పీలేరు రూరల్ : జిల్లాలో బీసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు సి. మల్లికార్జున, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో పీలేరు, కేవీపల్లె, కలికిరి మండలాల బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. అనంతరం కలికిరి మండల బీసీ అధికారి ప్రతినిధిగా ఇ. రెడ్డిశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజమ్మ, బీసీ మండల ప్రెసిడెంట్ ఎం. ప్రదీప్‌కుమార్, బీసీ నాయకులు వెంకటరమణ, రామకృష్ణ, బాబు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సామాజిక తనిఖీ

పెద్దతిప్పసముద్రం : మండలంలో ఉపాధి పనులపై గురువారం నుంచి సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఏపీఓ తిరుపాలప్ప అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చిఆఖరు వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో గత ఏడాది నుంచి మండలంలో 2,425 పనులు చేపట్టగా ఇందులో 703 పనులు పూర్తి అయ్యాయన్నారు.

అగ్నిమాపక సిబ్బంది చురుగ్గా వ్యవహరించాలి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



నూతన అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : అత్యవసర సమయాల్లో అగ్నిమాపక సిబ్బంది చురుగ్గా వ్యవహరించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. పీలేరు అగ్నిమాపక కేంద్రానికి కొత్తగా వచ్చిన అగ్నిమాపక వాహనాన్ని బుధవారం ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీ పి.వి. మిథున్‌రెడ్డి సహకారంతో రూ. 65 లక్షల విలువైన ఆధునిక అగ్నిమాపక వాహనం పీలేరుకు వచ్చినట్లు తెలిపారు. పీలేరు అగ్నిమాపక కేంద్రం ప్రారంభించినప్పటి నుంచి పాత వాహనాలతో కాలం వెలదీస్తూ వచ్చారని చెప్పారు. కొత్త వాహనం అందుబాటులోకి రావడంతో అత్యవసర సమయంలో సులభంగా ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, జెడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, మండల కోఆప్టెడ్ సభ్యుడు షఫీ, సర్పంచ్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు డాక్టర్ హబీబ్‌బాషా, ఉదయ్, ఆనంద్, భాస్కర్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక కేంద్ర అధికారి అనిల్‌కుమార్, పీలేరు ఫైర్ ఆఫీసర్ మస్తాన్, సీఐ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సయ్యద్‌షావలీ దర్గా రోడ్డు పనులు ప్రారంభం

నిమ్మనపల్లె : మండలంలోని ప్రముఖ ఆధ్యాత్మికకేంద్రం నిమ్మనపల్లె సయ్యద్‌షావలీదర్గా కట్ట సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే నవాజ్‌బాషా, దర్గా కమిటీ సభ్యులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో మూడు విడతలుగా అంతర్గత రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ.270 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. నిమ్మనపల్లె మండలంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి మొదటి విడతలో పదిపనులకు రూ.13.07కోట్ల నిధులతో 23 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. మూడోవిడతలో 22 పనులకు రూ.27.14 కోట్లు మంజూరుచేసి 37 కిలోమీటర్ల రోడ్డు పనులు చేయిస్తున్నామన్నారు. అలాగే నిమ్మనపల్లె -మదనపల్లె డబుల్‌రోడ్డు నిర్మాణపనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. నిమ్మనపల్లె సయ్యద్ షావలీ దర్గాకు రోడ్డు నిర్మాణం విషయమై కమిటీ సభ్యులు తన దృష్టికి తేవడంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి విన్నవించి రూ.96లక్షల నిధులు మంజూరుచేయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, మండల కన్వీనర్ సదాశివరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, మైనారిటీ నాయకులు మహమ్మద్‌రఫీ, రషీద్‌ఖాన్, బాబ్‌జాన్, వసీం, హోటల్‌రఫీ, సర్పంచులు, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాలీశ్వరస్వామి కొండ రోడ్డుకు రూ.7.5 కోట్లు

రోడ్డును పరిశీలించిన ఎస్ఈ, ఈఈలు

రామసముద్రం : రామసముద్రం మండలం ఆర్.నడింపల్లె పంచాయతీ బల్లసముద్రం సమీపంలోని కొండపై వెలసిన అతి పురాతనమైన శ్రీ వాలీశ్వరస్వామి కొండకు రోడ్డు నిర్మాణానికి బుధవారం పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈ చంద్రశేఖర్‌రెడ్డిలు రోడ్డును పరిశీలించారు. వాలీశ్వరస్వామి కొండకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల సహకారంతో రూ.7.5 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆలయాన్ని, కొండకు వెళ్లే రోడ్డు మార్గాన్ని పరిశీలించి, రోడ్డు వేసే మార్గాన్ని నిర్ణయించి నివేదికను ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. త్వరలో టెండర్ ఖరారుకాగానే పనులు చేపడతామని చెప్పారు.

వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



మాట్లాడుతున్న ఎండీసీ అధ్యక్షుడు గుర్రం రమేష్

పెద్దమండ్యం : రాబోయే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారధులు సమష్టిగా కృషి చేయాలని మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుర్రం రమేష్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలని అనే కార్యక్రమంపై ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎండీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ జరగబోయే ఎన్నికలలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలంటే మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించి, వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పీరమ్మ, వైస్ ఎంపీపీ శారదమ్మ, మాజీ ఎంపీపీ పి. ప్రసాద్‌రెడ్డి పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోసూరి రామక్రిష్ణ, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాసులు నాయక్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ వైస్ చైర్మన్ రషీదా, సర్పంచ్‌లు సోదనపల్లె బాషా, కంటి విశ్వనాధరెడ్డి, జింకా విశ్వనాధ, సరస్వతి, పీరాన్‌బి, పద్మావతమ్మ, జయమ్మ, భారతి, విజయకుమారి, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం మదనపల్లె మండలంలోని కొత్తవారిపల్లె పంచాయతీ కాశీరావుపేట ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజల అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ బోర్‌వెల్ మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఎంపీపీ రెడ్డెమ్మ, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఆనందపార్థసారధి, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగువకాశీరావుపేట, దిగువకాశీరావుపేట, మేకలవారిపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలును వివరించారు. కార్యక్రమంలో వెలుగుచంద్ర, ఎంపీటీసీ రెడ్డిరాణి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ జి.వెంకటరమణ, డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, సర్పంచ్ ఈశ్వరయ్య, వైస్ సర్పంచ్ మల్లికార్జున, గ్రామకమిటీ కన్వీనర్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం



కలికిరి పురవీధులలో ఊరేగుతున్న అమ్మవారు



మదనపల్లె సిటీ : ఊరేగింపులో దుర్గాదేవి అమ్మవారు

కలికిరి : దేవి నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా పార్వతీసమేత సోమేశ్వరాలయంలో తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారికి బుధవారం అంగరంగ వైభంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఆర్.ఎస్.రోడ్డు, బ్రాహ్మణ వీధి, మెయిన్ బజారు, టీ.బీ.రోడ్డు ప్రాంతాల్లో ప్రత్యేక అలంకరణ వాహనంలో అమ్మవారిని ఊరేగించారు. ఇంటింటా భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారిని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పుల్లారెడ్డి, అర్చకులు రామచంద్రశాస్త్రి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి ఊరేగింపు

మదనపల్లె సిటీ : దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని సొసైటీకాలనీలో దుర్గాదేవి అమ్మవారిని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి లడ్డు రూ.50,116 వేలు, చీర రూ.10,116 పలికింది. నిర్వాహకులు మార్పురి వినోద్, విక్రమ్, రోహిత్ భక్తులను అన్నదాన కార్యక్రమం చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారి పట్టణ సమీపంలోని తట్టివారిపల్లెచెరువులో నిమజ్జనం చేశారు. స్థానిక కమ్మగడ్డవీధి, ప్రశాంత్‌నగర్, సప్తగిరినగర్, నీరుగట్టువారిపల్లెలలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాలకు నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గంగమ్మతల్లి గ్రామోత్సవం

గుర్రంకొండ : మండల కేంద్రమైన గుర్రంకొండ గ్రామదేవత గంగమ్మతల్లి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. పది రోజుల పాటు దసరా ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. కర్ణాటకా నుంచి తెప్పించిన ప్రత్యేక నెమలి వాహనంలో అమ్మవారిని కొలువుదీర్చారు. రంగురంగుల పుష్పాలతో అమ్మవారి రథాన్ని అలంకరించారు. మేళతాళాలతో గ్రామపురవీధుల గుండా అమ్మవారిని ఊరేగించారు. ప్రజలు పెద్ద ఎత్తున గ్రామోత్సవంలో పాల్గొన్నారు.